త్వరితగతిన విస్తరణ పనులు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్ అన్నారు. ఆదివారం కాశీబుగ్గలో రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటి రోడ్డు పై ఉన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు ప్రక్కకు మళ్ళించాలని, ప్రస్తుతం రోడ్డు పై ఉండడం వల్ల పనులు చేయలేక పోతున్నామని, తక్షణమే ప్రక్కకు మళ్ళించాలని విద్యుత్ శాఖ అధికారులకు కోరారు. ఆయనతో పాటు విద్యుత్ లైన్లు ఇన్స్పెక్టర్ గార రాజారావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర-రణస్థలం: శాఖా గ్రంథాలయంలో ప్రతి ఆదివారం జరిగే చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ముందుగా దిన పత్రికల పఠనం, కథలు చదివించడం, దేశ నాయకుల జీవిత చరిత్రలను చదివించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతూ పుస్తక పఠనం వలన భవిష్యత్తులో సాధించవలసిన విజయాలను ఎలా సాధించవచ్చని మంచి మార్గాన్ని అనుసరించి మంచి విజయాలను సాధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపాలో చేరిన చినంచల ఎంపీటీసీ

విశాలాంధ్ర-పలాస : పలాస మండలం చినంచల ప్రాదేశిక స్వతంత్ర సభ్యుడు బమ్మిడి దుర్యోధనరావు తన అనుచరులు పెద్ద సంఖ్యలో కలిసి మంత్రి అప్పలరాజు సమక్షంలో వైకాపా పార్టీలో చేరారు.ఆదివారం ప్రగతి భవన్ ఆవరణలో జరిగిన పలాస నియోజకవర్గం సమీక్ష సమావేశంలో ఆయన పార్టీ కండువా వేసుకున్నారు. అదే గ్రామానికి చెందిన ముకుందతోపాటు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 26వ వార్డు లోని 80 కుటుంబాలు, నెయ్యల శివ అనుచర వర్గం, ఆటో యూనియన్ అధ్యక్షులు పల్లెటి గణపతి మంత్రి డా. అప్పలరాజు సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరికీ మంత్రి పార్టీ కండువా వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిట్టి, సాయికృష్ణ, భాస్కర్, పాల్గొన్నారు.

పంటలో దోమ నివారణకు తూటికాడ కషాయం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం కుశాలపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు చేత తూటికాడ కషాయాన్ని తయారు చేయించారు. ఈసందర్భంగా యూనిట్ ఇన్‌చార్జ్ రజినీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో కషాయాలు తయారు చేసుకుని పిచికారి చేయడం వలన పంటలలో పురుగు లను, తెగుళ్లను సమర్థవంతంగా నివారించ వచ్చునని తెలిపారు. ఆదివారం రైతులు వరి పంటలో సుడిదోమ నివారణకు తూటికాడ కషాయాన్ని తయారు చేసుకున్నారని అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో రైతులతో కషాయాలను తయారు చేయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అమ్మాజీ మరియు చిన్నారావు పాల్గొన్నారు.

అండర్ 18 బాలబాలిక జట్లు ఎంపికలు

విశాలాంధ్ర-టెక్కలి: శ్రీకాకుళం జిల్లా జూనియర్ అండర్ -18 జట్టు ఖో ఖో క్రీడా బాల బాలికల ఎంపికలు టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శ్రీకాకుళం జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు చిట్టి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి చిట్టి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ క్రీడలో పాల్గొనేందుకు జిల్లా నలుమూల నుండి 180 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 22 నుండి 24 తేదీ వరకు చిత్తూరు జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ ఎంపికలలో శ్రీకాకుళం జిల్లా ఖోఖో సంఘం ట్రెజరర్ బాదాన నారాయణ రావు, సాదు శ్రీనివాసరావు, షావుకారి నారాయణమూర్తి, టి.ఈశ్వరరావు, నీలాద్రి, తిరుమలరావు, కెకె.రామిరెడ్డి, జి.శ్రీనివాసరావు, రమేష్, కె.ప్రకాష్, జగ్గమ్మ, రఘునాధరావు, జగదీష్, శైలజ, వెంకీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పిసిని కృష్ణమూర్తి మృతికి సిపిఐ సంతాపం

ఫైల్ ఫోటో

విశాలాంధ్ర-పొందూరు: భారత కమ్యూనిస్టు పార్టీ లోలుగు గ్రామ మాజీ కార్యదర్శి, ప్రజా నాట్యమండలి, రంగస్థల కళాకారుడు పిసిని కృష్ణమూర్తి (62) గుండెపోటుతో మృతి చెందారు. పిన్నవయసులోని కృష్ణమూర్తి ప్రజల మధ్య జన చైతన్యం తెచ్చి కళాకారుడుగా గుర్తింపు పొందారు. ఆనాటి పల్లె గ్రామాలలో జరిగే నాయుడు, కరణాల, కుతంత్ర కుట్ర రాజకీయాలకు, జన మోసపూరిత దాగాకోరు విధానాన్ని కళ్లకద్దే రీతిలో గ్రామ గ్రామాల్లో భూమి బాగోతం ప్రదర్శనలు ఇచ్చి జనం మేల్కొల్పే పాటలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. అంతేకాకుండా బుర్రకథ లో హాస్యనటుడిగా మంచి గుర్తింపు పొందారు. సోషలిస్టు భావాజాలంతో తనదైన శైలిలో ప్రజా మేల్కొల్పుకు ఎంతోమంది కళాకారులను తయారు చేసి కళామతల్లి ముద్దుబిడ్డగా నిలిచారు. ఆయన మృతి పట్ల పొందూరు జి సిగడాం మండలాల మాజీ తాజా కమ్యూనిస్టు నేతలు కూన అన్నం నాయుడు, రాంబిల్లి సత్యనారాయణ, అల్లం శెట్టి రవికుమార్, శ్రీనివాసరావు,తవిటి నాయుడు, చేబ్రోలు గౌరీ శంకర్, జిల్లా ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు బెవర ఆంజనేయులుతో కూడిన వామపక్ష భావ బృందం పిసిని మృతికి సంతాప వ్యక్తం తెలిపారు.

సొండిలను బీసీ-ఏలో చేర్చాలి

విశాలాంధ్ర : ఎల్ఎన్‌పేట : సొండిలను బిసిడి జాబితా నుండి బీసీఏలో చేర్చాలని మండలంలోని సొండిలు డిమాండ్ చేశారు. ఆదివారం నరడాం గ్రామంలో మొగిలి తులసీరావు అధ్యక్షతన సొండి కుటుంబ సభ్యులు ఆత్మీయ కలయక సభను

నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సొండికులంలో ఎక్కువుగా నిరుపేదల ఉన్నారని బీసీడి జాబితాలో ఉండటం వలన అనేక ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందించి బీసీఏ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.సభలో రాష్ట్ర అధ్యక్షులు రత్నాల కాశీవిశ్వనాద్‌చౌదరి,రాష్ట్రప్రధాన కార్యదర్శి బెహర రాజారావు,రాష్ట్ర కొశాధికారి రత్నాల శ్రీనివాసరావు,ఉపాధ్యాక్షులు ఉత్తరకావాటం గణపతిరావు, మార్చంట్ నావీ స్టేట్ జాయింట్ సెక్రటరీ, జిల్లా సెక్రటరీ సాహుకారి నాగేశ్వరరావు, కొఆప్షన్ సభ్యులు మొగిలివురి వెంకటరామయ్య,సాహుకారి గోవిందరావు,రత్నాల బాలక్రిష్ణ,ఎస్ అభిమాన్య, వాసుదేవరావు, బాలక్రిష్ణ, ట్రాజరింగ్ సాహుకారి మురళీమోహన్, మొగిలి చంద్రరరావు, రత్నాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్, సీనియర్ నేత వజ్జ రాములు మృతి

సంతాపం వ్యక్తం చేసిన రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు, ఎంపీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, సంతబొమ్మాళి మండలం బోరుబద్ర మాజీ సర్పంచ్ వజ్జ రాములు ఆదివారం మృతి చెందారు. బోరుబద్ర పంచాయతీకి 3 సార్లు సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉండి చివరి శ్వాస వరకు సేవలందించారు. మాజీ సర్పంచ్ మృతి పట్ల, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. అలాగే శ్రీకాకుళం జిల్లా తెలుగు దేశం పార్టి యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇటీవల కాలంలో వజ్జ రాములు ఆరోగ్యం క్షీణించడంతో పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా తెలుగు దేశం పార్టి యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు పరామర్శించారు. ఇంతలోనే మృతి చెందటంతో సంతాప వ్యక్తం చేశారు. అలాగే సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కార్యదర్శి జీరు భీమారావు, రెడ్డి అప్పన్న లు సంతాపము వ్యక్తం చేశారు.

చిన్నారి అరవ్‌కు పలువురు ఆర్థిక సాయం

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-కవిటి: ఇటీవల విశాలాంధ్ర దినపత్రికలో వెలువడిన మా బాబును ఆదుకోండి అనే కథనానికి స్పందిస్తూ పలువురు దాతలు చిన్నారి అరవ్‌కు ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. మండలంలోని మాణిక్యపురం గ్రామానికి చెందిన రెండున్నర ఏళ్ల వయసు గల చిన్నారి అరవ్ హెచ్ ఎల్ హెచ్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని విశాలాంధ్ర దినపత్రిక కథనం ద్వారా తెలుసుకొని ఆదివారం నాడు సిక్కోలు ఉద్దానం సేవాసమితి 10 వేలు రూపాయలు అలాగే మజ్జిపుట్టుగ యస్ జే వై సంస్థ సభ్యులు స్పందించి 13,150 వేల రూపాయలు మొత్తం 23 వేల150 రూపాయలు అరవ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారి అరవ్ వైద్య ఖర్చులకు మిగతా శ్వచ్ఛంద సభ్యులు స్పందించి అండగా నిలవాలని కోరారు.

తండ్రి, కూతుర్ల మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో తండ్రి, కూతుర్లయిన నవ్య, గోవిందరావు మరణాలకు కారణమైన దోషులకు శిక్ష పడే వరకూ పోరాటం ఆగదని కళింగ కోమట్ల మహిళలు శపధం చేశారు. ఆదివారం రాత్రి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి కళింగ కోమట్ల మహిళలు అధికంగా హాజరై, కొవ్వొత్తులు వెలిగించి, ర్యాలీ నిర్వహించారు. వైసిపి కేంద్ర కమిటీ సభ్యురాలు, ధర్మాన పద్మప్రియ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ర్యాలీలో ఆమె మాట్లాడుతూ ఇద్దరి మరణాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి, చింతు అన్నపూర్ణ, సుడా ఛైర్మన్, కోరాడ ఆశాలత, పట్టణ వైసిపి మహిళ అధ్యక్షురాలు, సవర శైలజ, పాగోటి ధనలక్ష్మితో పాటు వైసిపి, టిడిపికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

2024లో చంద్రబాబే ఏపీకి ముఖ్యమంత్రి

- తప్పులను సరిదిద్ది పనిచేద్దాం
- టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎన్నికలు ఎప్పుడు జరిగిన చంద్రబాబే ఏపీకి కాబోయే ముఖ్యమంత్రి అని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మేము సైతం బాబు కోసం అంటూ ఆము దాలవలస మండల పార్టీ అధ్యక్షులు నూక రాజు అధ్యక్షతన ఆదివారం జరిగిన నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ వైఫ ల్యాలు క్షేత్రస్థాయిలో ఎండగట్టి టిడిపికి మద్దతు కూడగట్టాలన్నారు. సైకో ముఖ్య మంత్రి చేస్తున్న అరాచకాలకు చరమగీతం పాడాల్సిన కాలం ఆసన్నమైందని తెలిపారు. గతంలో చేసిన తప్పులను అంతర్గత సమా వేశాల్లో చర్చించి కలసికట్టుగా పనిచేస్తే 20 24లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయు డును చూడగలమని అన్నారు. జగన్ జేబు దొంగ కంటే మహా ప్రమాదకరం అని వివ రించారు. జేబుదొంగ ఒక్క జేబును మాత్రమే కత్తిరిస్తారని, జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రజల జేబుతోపాటు రాష్ట్ర ఖనిజ సంపాదన కూడా దోచేస్తాడని విమర్శించారు. గడిచిన ఎన్ని కల్లో జరిగిన అనుభవాలను గుర్తులో ఉంచు కొని సమర్థవంతంగా కలసికట్టుగా పనిచేస్తే విజయం మనదేనని ధీమ వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు ఒలే పనిచేసే పార్టీ ప్రతిష్టను సైకో జగన్ చంద్రబాబుకు చేస్తున్న అన్యాయాలను గ్రామస్థాయిలో వివరించి వారి అభిమానం పొందాలన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తమ్మినేని చంద్రశేఖర్, సుజాత, సనపల డిల్లేశ్వరరావు, సంపద రావు మురళీధరరావు, సనపల చెల్లం నాయుడు, గొండు రమణమూర్తి, తమ్మినేని అప్పలనాయుడు, ఎండ అప్పలనాయుడు, బొడ్డేపల్లి గౌరీపతి, సర్పంచులు ఎంపీటీసీలు టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో సత్తా చాటాలి

- శ్రీకాకుళం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బలభద్రుని సురేష్ కుమార్
- ఉత్సాహంగా జిల్లా స్థాయి అండర్-23, సీనియర్ విభాగాల ఫెన్సింగ్ పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జిల్లాకి చెందిన ఫెన్సింగ్ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో కూడా సత్తా చాటాలని జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బలభద్రుని సురేష్ కుమార్ (రాజా) సూచించారు. ఫెన్సింగ్ క్రీడాకారులకి జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ఉందని, వారు మరిన్ని పథకాలు సాధించి శ్రీకాకుళం పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక టౌన్ హాల్ లో నిర్వహించిన అండర్ 23, సీనియర్ విభాగాలలో పురుషులు,మహిళలకి వేర్వేరుగా నిర్వహించిన పోటీలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అండర్ -23,సీనియర్ విభాగాల ఫెన్సింగ్ పోటీలను ఆయన అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ బలభద్రుని సురేష్ కుమార్(రాజా) మాట్లాడుతూ టౌన్ హాల్ వేదికగా జరుగుతున్న ఫెన్సింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఫెన్సింగ్ పోటీలలో క్రీడాకారులు రాణించాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ పరంగా క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకి ఎంపికైన వారు ఈ నెల 14,15 తేదిలలలో కాకినాడలోని శుభం కాపు కళ్యాణ మండపం నందు జరగబోయే 10వ రాష్ట్ర స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ ,7వ రాష్ట్ర స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ (అండర్ -23) పోటీలలో పాల్గొని సత్తాచాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు కార్యదర్శి జోగిపాటి వంశీ, కోశాధికారి డి.భవానీ, రాహుల్, దిబ్బ దిలీప్ కుమార్, వైశ్యరాజు మోహన్ ,గిడుతూరి వెంకటేశ్వరరావు, సుధీర్ వర్మ, గురుగుబెల్లి ప్రసాద్ ,సంపతిరావు నాయుడు, జిలానీ, సహోర కృష్ణ, కర్రా భాస్కర్ రావు, చిన్న బాస్కర్, నెక్స్ జెన్ కంప్యూటర్ సంస్థ అధినేత రఘునాధ్ రావు, ఇంజనీర్ అనిల్ కుమార్, డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ దినమని, పెయ్యల చంటి, నవీన్, శీర రాజు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన స్టేడియం పనులు పూర్తి

- రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు
- కోడి రామమూర్తి స్టేడియంలో ' థాంక్ యూ సీఎం సార్' కార్యక్రమం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: త్వరితగతిన కోడి రామ్మూర్తి స్టేడియం పనులు పూర్తి చేయనున్నామని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. థాంక్ యూ సీఎం సార్ కార్యక్రమాన్ని కేఆర్ స్టేడియం ప్రాంగణాన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టాం. వేరు వేరు సందర్భాల్లో సీఎం జగన్ ను కలిసి నప్పుడు స్టేడియం కోసం ప్రస్తావిస్తే.. ఆయన సానుకూలంగా స్పందించారు. ఎన్ని నష్టాలు, కష్టాలు వచ్చినా ఇచ్చిన మాట నెరవేర్చే మనస్తత్వం, వ్యక్తిత్వం సీఎం జగన్ సొంతం. జిల్లా ప్రజల చిరకాల ఆంకాంక్ష అయిన స్టేడియం నిర్మాణం కోసం రూ .12 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు, పట్టణ ప్రజలు, క్రీడా కారుల తరు వున శుభాకాంక్షలు తెలుపు తున్నానన్నారు. ఆ రోజు అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా జిల్లాకు వచ్చిన సందర్భాన సీఎం జగన్ నాటి బహిరంగ సభలో నిధుల విషయమై ప్రకటించారు. ఏదో బిల్డింగ్ కట్టించినంత మాత్రాన అభివృద్ధి అయిపోదు. ప్రజల జీవన ప్రమాణాలు పెరుగు పడాలని, అదే కదా అసలైన అభివృద్ధి. క్రీడలు అనేవి, ఊరు, రాష్ట్ర, దేశం స్థాయిని ప్రపంచానికి తెలియజేస్తాయన్నారు. జాతీయ స్థాయిలో సూచీలు గమనిస్తే, గడిచిన కాలం అంటే, ఈ నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళిందన్నారు. పాలనకు సంబంధించి చాలా సంస్కరణలు తీసుకువచ్చామని శాఖల్లో సంస్కర ణలు తీసుకు వచ్చామన్నారు. 75 ఏళ్లలో ఎవ్వరూ చేసేందుకు సాహసించని పనులు సీఎం జగన్ నేతృత్వంలో చేపట్టాం..పూర్తి చేశామన్నారు. స్టేడియం అనేది మన అందరి అస్తి, దానిని కాపాడుకోవాలని, గతంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి సంబంధించిన పనులను ఉమ్మడి రాష్ట్రంలో రెవెన్యూ మంత్రి గా ఉంటూ ఆనాడు వైఎస్సార్ హయాంలో మంజూరు చేయించా నన్నారు. జిల్లాకు చెందిన అన్ని ముఖ్య కార్యాలయాలు ఒకే చోట నిర్మాణం చేయాలని ఆ మోడల్ ను రూపకల్పన చేశాం. అవి కూడా ఫిబ్రవరిలోగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షులు సాదు వైకుంఠ రావు, ఎంఎస్ఆర్, గులోనా, సుంకరి కృష్ణ, సుందర రావు, మెంటాడ స్వరూప్, సాంబ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ శ్రీకాకుళం నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ నందు ఆదివారం నియోజకవర్గం చేనేత కార్మికుల (వీవర్స్) ఆధ్వర్యంలో 26వ రోజు రిలే నిరహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ దీక్షలో శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, మరియు నియోజకవర్గం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కొత్తూరులో : బాబుతో మేము సైతం నిరసన కార్యక్రమం ఆదివారం కొత్తూరులో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ పాల్గొన్నారు.అక్రమ కేసు లో తమ పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు ను వైసీపీ ప్రభుత్వం అరెస్ట చేయించింది నిప్పులాంటి ,నిజాయితీపరుడు బాబును అరెస్ట్ చేశారు దిని ఫలితం ఇందుకు కారకులు అనుభవించక తప్పదు అని మాజీ ఎమ్మెల్యే కలమట అన్నారు ఈ నిరసన కార్యక్రమం లో తెలుగుదేశం మండల స్థాయి నాయుకులు మాతల గాంధీ, చింతాడా కోటేశ్వరరావు , ఆ గత ముడి అరుణ్ కుమార్, జి.కమలాకర్ , నెల్లి అచ్యుత రావు , బెర్రీ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా కొవ్వొత్తులు వెలిగిస్తూ నిరసనలు.

సరుబుజ్జిలిలో : చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ పిలుపుమేరకు ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలంలో పలు పంచాయతీల్లో కొవ్వొత్తుల వెలుగుతూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మతలబుపేట గ్రామపంచాయతీ

మాజీ సర్పంచ్ నూకా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికైనా అవినీతి ముఖ్యమంత్రి కక్ష సాధింపు చర్యలు మానుకోకపోతే ఐదు కోట్ల ఆంధ్రులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మతలబుపేట తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుతో లైట్లును ఆఫ్ చేసి కొవ్వొత్తులతో కాంతితో క్రాంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

నవ్య కుటుంబానికి వైసిపి, టిడిపి ప్రతినిధులు పరామర్శ

విశాలాంధ్ర-నరసన్నపేట: వరకట్న వేధింపుల్లో భాగంగా ఆత్మహత్య చేసుకున్న మృతురాలు నవ్య కుటుంబ సభ్యులకు ఆదివారం వైసిపి జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జ్, బగ్గు రమణమూర్తి జోగిపేటలో పరామర్శించారు. ఈ సంధర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ నవ్య మరణాన్ని జీర్ణించుకోలేని తండ్రి గోవిందరావు చెరువులో పడి మృతిచెందటం చాలా బాధాకరమన్నారు. తండ్రీ, కూతుర్ల మరణానికి కారణమైన నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా చూస్తానని, ఇప్పటికే జిల్లా ఎస్.పి, రాధికతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. బాధిత నవ్య కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని హామీ ఇచ్చారు. అలాగే మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ నవ్య, ఆయన తండ్రి గోవిందరావు మృతికి కారణమైన నిందితులకు చట్టపరంగా శిక్షపడే వరకూ తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని, సరైన న్యాయం జరగని పక్షంలో ప్రభుత్వంపై పోరాటానికి వెనుకాడబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రతినిధులు, మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, కెసిహెచ్‌బి.గుప్తా, పొట్నూరు సాయిప్రసాద్, వైశ్యరాజు కేశవరాజు, టంకాల రామ్మీ, వైశ్యరాజు సత్యానందరాజు, టిడిపి ప్రతినిధులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామా రావు, జామి వెంకటరావు, పూణ్ణ వేంకటేశ్వరరావు, బోయిన సతీష్, శిమ్మ చంద్రశేఖర్, బెవర రాము తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలో గౌతు కుటుంబాన్ని తరిమికొట్టాలి

- 60 ఏళ్లుగా ప్రజలకు పట్టిన పీడ వదులుతుంది
- రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : 2024 సార్వత్రిక ఎన్నికలలో పలాస నియోజకవర్గం లో గౌతు కుటుంబాన్ని తరిమి కొడితే వారి చిరునామా గల్లంతవుతుందని, నియోజకవర్గానికి 60 ఏళ్లుగా ప్రజలకు పట్టిన పీడ వదులుతుందని రాష్ట్ర మంత్రి డా.సిదిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం

ప్రగతి భవన్ ఆవరణలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగిన 'జగన్ రావాలి..జగన్ కావాలి' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్నాలుగు ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేశాను..నలభై ఏళ్ళ రాజకీయ చరిత్ర ఉంది.. తాను ఏ నాడు అవినీతి చేయలేదని ప్రతీ సమావేశంలో చెప్పిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైలుకు ఎందుకు వెళ్ళారో చెప్పగలరా.? అంటూ రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు. జగనే కావాలి... జగనే రావాలి కార్యక్రమాన్ని ఎందుకు చేసుకుంటున్నామని ఆలోచిస్తే జగన్ లాంటి దమ్ము ధైర్యం కలిగిన నాయకుడు కావాలని, జగన్ అధికారంలో ఉంటే ప్రతి పేదవాడికి రాజకీయాలకతీతంగా మంచి జరుగుతుందని జగన్ మళ్ళీ మళ్ళీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నా మన్నారు. చంద్రబాబు నాయుడు దొరికిన దొంగ అయితే మరో దొంగ నారా లోకేష్ డిల్లీ వీదుల్లో తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలకు రూ. 3 లక్షల కోట్ల రూపాయలు పథకాల రూపంలో లబ్ధిదారులకు చెల్లించడం జరిగిందన్నారు. పలాస, సోంపేట, నియోజకవర్గంలో ఆరవై ఏళ్ళు పరిపాలించి ఏమి అభివృద్ధి చేశారో చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే మంత్రిగా నాలుగున్నర ఏళ్ళలో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తమ ఓటు హక్కును ఉపయోగించి గౌతు కుటుంబీకులను ఓడించి పలాస నుంచి తరిమేద్దామన్నారు. నేను నిమిత్తమాత్రుడునని ఇంతవరకు మీరు చెప్పిందే చేశానని ఇకపై కూడా మీరు చెప్పిందే చేస్తానని అన్నారు. నాకు రాజకీయాలు తప్ప మరో పనిలేదని నిత్యం మీకు(ప్రజలకు) అందుబాటులో ఉంటానని అర్ధరాత్రి తలుపు తట్టిన పలుకుతానన్నారు. ప్రస్తుతం రణరంగం లోనికి దిగుతున్నానని మీరంతా ఎంతో నిబద్ధతతో, కృషితో, పట్టుదలతో ఐక్యతతో కలిసి పనిచేసి, మనకు దూరంగా ఉన్న వారిని కూడా కలుపుకొని ముందుకు సాగితే విజయం మనదే అని అన్నారు. రానున్న ఎన్నికలలో నన్ను గెలిపించి జగన్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. టిడిపి జరుపుతున్న దిక్కుమాలిన దీక్షలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, జగన్ నాలుగున్నర ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని అన్నారు. ప్రతి గ్రామంలో, పట్టణంలో, టీడీపీ నాయకుల అవినీతి, అరాచకాల కోసం మాట్లాడుకోవాలని అప్పుడే ప్రజలకు చంద్రబాబు ఎందుకు జైల్లోకి వెళ్ళాడు అనేది తెలుస్తుంది అన్నారు. ప్రతీ గృహ సారదులు 50 చొప్పున ఓట్లు వేయించ గలిగితే పలాసలో గెలుపు తథ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో తన గెలుపు కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే అందరం కూర్చుని పరిష్కారించి కలిసి కట్టుగా పని చేసి వైసీపీ గెలుపు కు కృషి చేయాలన్నారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు(చిట్టి) పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, మందస ఎంపీపీ డొక్కారి దానయ్య, హనుమంతు వెంకటరావు, వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు ఎంపిటిసిలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు, గృహ సారదులు పాల్గొన్నారు.

ఆదిత్యుని దర్శించుకున్న విజయనగరం కలెక్టర్ దంపతులు

విశాలాంధ్ర-అరసవల్లి: ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని ఆదివారం విజయనగరం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ దంపతులు కుటుంబసమేతంగా దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు. అనంతరం సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న ధర్మ ప్రచార వారోత్సవములులో భాగంగా గోపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్ని దానాల్లోను అన్నదానం గొప్పది

172వ రోజు అన్నా క్యాంటీన్ కొనసాగింపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : అన్నిదానాల్లోనూ అన్నదానం గొప్పదని, అన్నార్తుల కోసమే అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ ఆదివారం 172వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్ లో 172వ, రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పల్చోట పేదలకు నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 545 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సర్ అంబటి లక్ష్మి రాజ్యం, రావుల

రెవ. పాస్టర్ జాకబ్ అధికారికి వీడ్కోలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో 23 సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలంగా పనిచేసినటువంటి పాస్టర్ డాక్టర్ రెవరెండ్ జాకబ్ అధికారి కి ఘనంగా వీడ్కోలు సభ నిర్వ హించారు. ఈ వీడ్కోలు సభలో సంఘ కార్యవర్గం, స్త్రీల సమాజం, యవ్వన సమాజం, సండే స్కూల్ మరియు అనుబంధ సంఘాలు మదనాపురం, రాగోలు, దుప్పలవలస మరియు సంఘ సభ్యులు ఈ వీడ్కోలు సభలో పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. వారు చేసిన సేవలు కొనియాడుతూ ఇంకా మరెంతగానో దేవుని సేవలో ముందుకు సాగాలని ప్రార్ధనలో పాల్గొన్నారు. అనంతరం సన్మాన గ్రహీత డాక్టర్ రెవరెండ్ జాకబ్ అధికారి మాట్లాడుతూ దేవుని సేవకు సమర్పించుకునేవారు అనేక కష్టనష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అనేక అవరోధాలను దాటుకొని సంఘ పరిచర్యలో కొనసాగవలసి వస్తుందని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా దేవుని కొరకు పరిచర్యలో ముందుకు కొనసాగుతానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ పెద్దలు డి. బి. డి.బి కుమార్, ఎం ఆనంద రత్నకుమార్, డి ప్రసాదరావు, ఎం ఎస్ సి శేఖర్, హేమాచక్రవర్తి, స్త్రీల సంఘం ప్రెసిడెంట్ సరోజ, సండే స్కూల్ సూపర్డేండెంట్ వసంతకుమారి, యూత్ ప్రెసిడెంట్ కుమారి బృందా ఫ్లోరెన్స్, యూత్ సభ్యులు సంఘ విశ్వాసులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కామన్ సివిల్ కోడ్ అనర్ధదాయకం

ప్రముఖ న్యాయవాది జహా అరా

విశాలాంధ్ర-పలాస : వివిధ మతాలు, కులాలు, ఆచారాలు, సాంప్రదాయాలు ఉన్న భారతదేశంలో ఒకే దేశం ఒకే చట్టం పేరుతో మైనారిటీలు లక్ష్యంగా కామన్ సివిల్ కోడ్ తీసుకురావాలనే బిజెపి ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పి కొట్టాలని ప్రముఖ న్యాయవాది జహా హర పిలుపు నిచ్చారు. ఆదివారం కాశీబుగ్గలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులు జరుగుతున్న సందర్భంలో ఆమె ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. ముస్లిం మైనారిటీల మీద మైనార్టీ మతం మీద దాడులు చేస్తూ, ఎన్నికల ప్రయోజనాలు కోసం ఇటువంటి నిరంకుశ చర్యలుకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఎన్నికల ప్రయోజనాల కోసం మోదీ చేస్తున్న కుట్రలన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం రాష్ట్ర నాయకులు బి.ఈశ్వరమ్మ , రమా, రాష్ట్ర అధ్యక్షులు ఎం విష్ణు, బి పద్మ ఈ అనసూయ, శాంతి చిలకమ్మా, కల్పన తదితరులు పాల్గొన్నారు.

నవ్యను చంపినవారిపై కఠినచర్యలు చేపట్టాలి

డిఎస్పీకి కళింగ కోమట్లు డిమాండ్

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో సంచలనంగా మారిన వివాహిత నవ్యను చిత్రహింసలకు గురిచేసి, అగ్నికి ఆహుతి చేసిన నిందితులపై కఠిన చర్యలు చేపట్టాలని శ్రీకాకుళం డిఎస్పీ, డి.బాలచందర్‌రెడ్డికి శనివారం రాత్రి వినతిపత్రమందించారు. ఎంపిపి. ఆరంగి మురళీధర్ ఆధ్వర్యంలో అందించిన వినతిపత్రాన్ని పరిశీలించిన డిఎస్పీ, బాలచందర్‌రెడ్డి మాట్లాడుతూ నిందితులను అదుపులోకి తీసుకున్నామని, చట్టప్రకారం నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కళింగ కోమట్ల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణానికి నిలయమైన నరసన్నపేట పట్టణంలో ఇటువంటి సంఘటనలు జరగటం విచారకరమని అన్నారు. అంతేకాక కూతురు మరణాన్ని జీర్ణించుకోలేని తండ్రి, గోవిందరావు చెరువులో పడి మృతి చెందటానికి పొడుగు సంతోష్ కుటుంబ సభ్యులు పరోక్షంగా కారణమయ్యారని తెలిపారు. నవ్య కుటుంబానికి న్యాయం జరిగేంతవరకూ వైసిపి, కళింగ కోమట్ల సంఘం అండగా వుంటామని హామి ఇచ్చారు. ఈ

భగవద్గీత పౌరులకు దిక్సూచి - ఉపన్యాసకులు కంచు మోజు

విశాలాంధ్ర-పోలాకి: సమాజంలో ప్రతి పౌరునికి భగవద్గీత ముఖ్య ఆధారమని పార్వతీపురం స్వామి ఆశ్రమం కార్యదర్శి కొంచు మోజు రామ్మోహనరావు అన్నారు. ఆదివారం మండలంలో గల చింతాడ పేటలో శ్రీరామయోగి ఆశ్రమం ప్రాంగణంలో జరిగిన సత్సంగ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాట్లాడారు.సమాజం వికసించుటకు శ్రీకృష్ణుని బోధనలు అవసరమని అన్నారు. ప్రస్తుత కాలంలో ఆధ్యాత్మికమైన బోధనలు అవసరమని ఉపోద్ఘదించారు. ప్రపంచమంతటా ఆధ్యాత్మిక బోధనలు బోధ పడుతున్నాయని దీంతో ప్రపంచశాంతి నెలకొల్పుటకు అవకాశము ఉందని అన్నారు. శ్రీ రామయోగి ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు బమ్మిడి విశ్వనాథం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్రహ్మాచారి ప్రకాశానంద అప్పలనాయుడు అనంతరావు లక్ష్మణరావు గోవిందరావు గోపాలరావు రామకృష్ణ పలువురు ఆధ్యాత్మిక క్రియలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాటుసారా ఊటలు ధ్వంసం

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మెళియాపుట్టి మండల పరిధిలో గల సవర మల్రిపాడు గిరిజన గ్రామంలో సిఐ వినోద్ బాబు ఆధ్వర్యంలో నాటుసారా ఊటలను ధ్వంసం చేసినట్టు స్థానిక మెళియాపుట్టి ఎస్ఐ రాజేష్ తెలిపారు. ఆదివారం నాడు మండలంలోని మల్రిపాడు సీ పంచాయతీ పరిధిలో గల సవర మల్రిపాడు గ్రామంలో పాతపాట్నం సీఐ వినోద్ బాబు నేతృత్వంలో ఇరువురుని అదుపులోకి తీసుకుని సుమారు 1200 లీటర్ల నాటుసారా ఊటలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. అనంతరం 50లీటర్ల నాటుసారాతో పాటు సంబంధిత పాత్రలను కూడా స్వాధీన పరుచుకొని వారి పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. సిఐ వినోద్ బాబు, తోపాటు స్థానిక ఎస్ఐ రాజేష్, ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆదిత్యుని దర్శించుకున్న తిరుపతి మేయర్

విశాలాంధ్ర-అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని ఆదివారం ఉదయం తిరుపతి మేయర్ డాక్టర్ రాచ శిరీష యాదవ్ కుటుంబసమేతంగా దేవాలయం నకు విచ్చేసి శ్రీస్వామివారిని దర్శించు కున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు.

ప్రతినిధుల సదస్సుకు మండల ప్రతినిధులు

విశాలాంధ్ర-టెక్కలి : పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో విజయవాడలో నేడు జరగనున్న పార్టీ ప్రతినిధుల సదస్సుకు టెక్కలి నియోజకవర్గ మండల ప్రతినిధులు విజయవాడ వెళ్తున్న బస్ ను టెక్కలి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ దువ్వాడ వాణి జెండా ఊపి ఆదివారం ప్రారంభించారు. ప్రతినిధులతో కలిసి ఇనన్‌చార్జ్ దువ్వాడ వాణి అదే బస్సులో విజయవాడ బయలుదేరారు.

పాతపట్నం నుండి 32 మందికి వైసీపీ పార్టీ ప్రతినిధుల సభకు ఆహ్వానం

విశాలాంధ్ర-కొత్తూరు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి ప్రతినిధుల సభకు పాతపట్నం నియోజిక వర్గం నుండి 32 మంది వివిధ హోదాల్లో ఉన్న పార్టీ, పార్టీకి చెందిన ప్రతినిధులకు అవకాశం లభించింది.ఇందులో పార్టీకి చెంది ప్రజా ప్రతినిధులు ఎంపీపీ,వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,పార్టీ పరంగా మండల కమిటీ అధ్యక్షులు ,జేసిఎస్ కన్వీనర్లు ఎమ్మెల్యేతో కలుపుకొని మొత్తం 32 మందికి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న పార్టీ ప్రతినిధుల సభ్దకు హాజరై అవకాశం లభించింది. కాగా కొత్తూరు మండలం నుండి ఎంపీపీ సవర సావిత్రి, జడ్పీటిసి కామక ప్రభావతి, వైస్ ఎంపీపీలు లోతుగెడ్డ తులసి వరప్రసాద్ రావు, మెండ సుమతి, వైసీపీ మండల కమిటీ అధ్యక్షులు సారిపిల్లి ప్రసాద్ రావు జే.సిఎస్ కన్వీనర్ గండివలస ఆనందరావులకు వైసీపీ రాష్ట్ర ప్రతినిధుల సభలో పాల్గొనే అవకాశం దక్కింది.

26వ రోజుకు చేరుకున్న నిరాహారదీక్షలు

కాశీబుగ్గ-పలాస : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కాశీబుగ్గ లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఆదివారంతో 26 వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబు రావు, లోడగల కామేష్, బడ్డ నాగరాజు,గురిటి సూర్య నారాయణ, సూరాడ మోహనరావు, శశిభూషణరావు, సురేష్, సప్ప నవీన్, సంతోష్, గంగారాం, శసనపురి మురళి, చంద్రరావు, శ్రీ ను, రామక్రిష్ణ, సత్యం, నర్సింగ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

విశాలాంధ్ర-పలాస : వైసిపి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని, అందుకు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసి సమన్వయంగా పనిచేయాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. ఆదివారం కాశీబుగ్గ ప్రైవేటు కళ్యాణ మండపంలో జనసేన నాయకులు సంతోష్ పండా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుంద న్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు జనసేన నాయకులు కార్యకర్తలు సహకరించాలని కోరారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లోడగల కామేష్,బడ్డ నాగరాజు, సప్ప నవీన్, కేదార్, సవర సుమన్, కిల్లి బాలక్రిష్ణ, మేడిశెట్టి మూర్తి, శివ, కె.క్రిష్ణరావు, పైల చిట్టిబాబు, అనిల్,విజయ, వరలక్ష్మి, కిరణ్, సాయి, ఢిల్లీరావు, అఖిల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

రబీ డ్రై షోయింగ్‌పై అవగాహన ర్యాలీ



విశాలాంధ్ర-గార : మండలం వత్సవలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు చేత ఏకపంట వద్దు అంతర పంటలు ముద్దు అంటూ రబీ డ్రై షోయింగ్‌పై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్చార్జి గనమ్మ మాట్లాడుతూ వరి పంట తరువాత వేసుకునే పంటలలో పలు పంటలు వేసుకుని సాగు చేయడం వలన అదనపు ఆదాయం తో పాటు పంటలో జీవవైవిధ్యం ఉంటుందని తెలుపుతూ ర్యాలీ చేశామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో పలు పంటలు మరియు అంతర పంటల గురించి రైతులకు తెలియజేశామని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది భాగ్యలక్ష్మి, సుబ్బలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు పాపారావుకు సన్మానం

విశాలాంధ్ర-మందస: మండలం దేవపురం గ్రామానికి చెందిన ముంజేటి పాపారావు మాస్టర్ కి 2023 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ గురుకుల ఉపాధ్యాయులుగా అవార్డు రావడం తో పాటు మందస మండలం డిమిరియా గ్రామానికి చెందిన న్యాయవాది సీర నాగభూషణం సోంపేట బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా ఎన్నికవ్వడంతో ఆదివారం తూర్పు కాపు సంక్షేమ అధ్యక్షులు సనాపతి కిషోర్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తూర్పు కాపు నాయకులు మాట్లాడుతూ ఎవరు ఏ రంగంలో రాణించాలన్న గురువు యొక్క కృషి ఎంతైనా ఉంటుందని, గురువు లేనిదే మనిషి యొక్క జీవితానికి పరిపూర్ణత రాదని అన్నారు. అలాంటి వారిని సన్మానం చేసుకోవడం మన అదృష్టం అని,అందరూ కూడా కుల ఐక్యత కోసం, కుల అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ ముందుకు సాగాలని, ఎవరు ఏ పార్టీలో ఉన్న కాపు జాతి అభివృద్ధికోసం ఐక్యంగా పనిచెయ్యాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు కుల నాయకులు వాగడ సూర్యారావు చౌదరి, మందస మండలం వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, జిల్లా మాజీ గ్రంధాలయ అధ్యక్షులు పీరికట్ల విఠల్, పలాస మండలం మాజీ జడ్పీటీసీ హరిప్రసాద్, ఉమామహేశ్వరరావు, తమిరియా భాస్కరరావు, రట్టి లింగరాజు, చౌదరి మురళి, మజ్జి భాస్కరరావు, బిన్నాల శివ, కొల్లి ఫాల్గుణ,పైల నాగార్జున, డొక్కా లక్ష్మీనారాయణ, పుట్టి మాధవరావు, రౌతు చిరంజీవి,రట్టి లక్ష్మణరావు, ముంజేటి చంద్రశేఖర్ మరియు తూర్పుకాపు సభ్యులు పాల్గొన్నారు.

విజయవాడ సభకు బయలుదేరిన వైసిపి ప్రతినిధులు

విశాలాంధ్ర-నరసన్నపేట : విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వైసిపి సమావేశానికి ఆదివారం పట్టణం నుండి వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ పార్టీ ప్రతినిధులుతో బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ పట్టణంలో నిర్వహించే ఈ సమావేశానికి సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 8వేల మంది పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులతో చర్చిస్తారని తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశం నిర్వహిస్తున్నారని అన్నారు. విజయవాడకు బయలుదేరిన వారిలో డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి ప్రతినిధులు, ముద్దాడ బైరాగినాయుడు, చింతు రామారావు, సురంగి నర్సింగరావు, ధర్మాన జగన్మోహనరావు, కణుసు సీతారాం, బార్ల వేణుగోపాలరావు, కణితి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలలో ఏ.టి.యమ్ మోడల్ సాగు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మండలం సింగుపురం యూనిట్ లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు స్వీప్ స్వచ్ఛంద సంస్థ టీమ్ ఆధ్వర్యంలో సిబ్బంది మెంటార్ గా పనిచేస్తున్న కల్పన 20 సెంట్లు విస్తీర్ణంలో ఏ.టీ.ఎం మోడల్ వేసుకున్నారు. ఈ మోడల్ తాలూక ముఖ్య ఉద్దేశం నిత్యం ఆదాయం తో పాటు పంటలో జీవవైవిధ్యం ఉంటుంది. రైతులకు పలు పంటల ద్వారా అదనపు ఆదాయం కూడా వస్తుందని తెలిపారు. ఏటీఎం మోడల్ అనగా ఎనీ టైం మనీ అని ఇందులో నెలకు 20 వేల వరకు ఆదాయాన్ని తీయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

కొమరం భీమ్ 83వ వర్ధంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : మన్యం వీరుడు కొమరం భీమ్ 83వ వర్ధంతి కార్యక్రమం నగరంలో గల జ్యోతిరావ్‌పూలే పార్కులో ఉన్న ఆయన విగ్రహం వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్ట చంద్రవతి రావు, తిప్పాన గాంధీ, జంజూలూరు రామారావు లు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమరం భీమ్, (1901 అక్టోబరు 22 - 1940 అక్టోబరు 27) తెలంగాణా విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు అన్నారు. ఇతను ఆదిలాబాద్ అడవులలో, గోండు కుటుంబంలో జన్మించారని, గిరిజన గోండు తెగకు చెందిన కొమరం చిన్నూ- సోంబాయి దంపతులకు ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో 1901 సంవత్సరంలో జన్మించాడన్నారు. పదిహేనేళ్ల వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం కుటుంబం కరిమెర ప్రాంతంలోని సర్దాపూర్‌కు వలస వెళ్లిందన్నారు. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడని, ఇతను అడవిని జీవనోపాధిగా చేసుకొని అన్ని రకాల నిజాం అధికారాలను (అనగా న్యాయస్థానాలు, చట్టాలు) తోసిపుచ్చి అతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడన్నాడన్నారుజ పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా మరియు తమ భూమి లో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్(భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని పేర్కొన్నారు.

టెక్కలిపాడులో హిమోగ్లోబిన్ పరీక్షలు

విశాలాంధ్ర-జలుమూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా జలుమూరు మండలం టెక్కలిపాడులో వైద్య సిబ్బంది ఇంటింటా ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వ హించారు. దీనిలో భాగంగా హిమోగ్లోబిన్, రక్త పోటు, మధుమేహం వంటి ఏడు ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. సచివాలయ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్వాతి మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సచివాలయ ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్త అప్పలనరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

స్వల్ప కాలిక వరి పంట పండింది

విశాలాంధ్ర-జలుమూరు : మండలం పలు గ్రామాల్లో స్వల్ప కాలిక వరి పంట పండింది. తక్కువ రోజుల్లో పండిన వరి చేను కోతల తరువాత రబీలో వాణిజ్య పంటలు సాగు చేస్తారు. వాణిజ్య పంటల్లో ప్రధానంగా మొక్కజొన్న, కర్బూజా, నువ్వు, రాగులు, జీలుగు పంటలను పండిస్తామని రైతులు చెబుతున్నారు. జలుమూరు మండలం శ్రీముఖలింగం, నగరికటకం, అచ్యుతాపురం, మెట్టపేట, తిమడాం, అల్లాడ, రామకృష్ణాపురం, మాకివలస, పర్లాం తదితర గ్రామాల్లో స్వల్ప కాలిక పంట పండింది.

రైతు అవసరాలే వ్యాపారికి ఆదాయం

- ఎరువులు కృత్రిమ కొరత
- బ్లాక్ లో విక్రయాలు
- తూ తూ మంత్రంగా విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆరుగాలం కష్టపడి అన్నం పెట్టే రైతన్న నేడు ఎరువులు పురుగు మందులు కొనలేక పెట్టుబడి భారం పెరిగి అప్పులు ఊబిలో కూలికి పోతున్నారు. రైతు దేశానికి వెన్నెముకని నేతలు బహిరంగ సమావేశాల్లో ఊదరగొడుతున్నప్పటికీ వాటి అమలు తీరు అధ్వానంగా ఉంది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని ఎరువుల విక్రయ ట్రేడర్లు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ అమాయకులైన రైతులను మోసం చేస్తున్నట్లు తెలిసింది. కృత్రిమ కుర్తా సృష్టించి అద నపు ధరలకు వాటిని వెక్కిరిస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవలసిన అధికారులు ధృత రాష్ట్ర పాలన సాగిస్తున్నట్లు తెలిసింది. రైతు లు కొనుగోలు చేసిన ఎరువులు పురుగు మందు బండికి బండి కోసం లకు బిల్లులు అడిగినప్పటికీ వారిని హేళన చేస్తూ బిల్లు లేవంటూ తెగేసి చెబుతు న్నట్లు రైతులు వాపోతున్నారు.

రిటైలర్ల సిండికేట్... మార్కెట్లో ఎరువులు పురుగు మందులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. యూరియా, పొటాస్ వంటి వాటిపై నూరు నుండి 150 రూపాయలు వరకు అధిక మొత్తంలో రైతుల నుండి వసూలు చేసి వారిని నిలువునా దోచేస్తున్నట్లు ఆవేదన చెందుతున్నారు. వారి అవసరాలు దృష్ట్యా వ్యాపారులు రైతును నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు. ఎప్పటికప్పుడు వ్యాపార సంస్థలపై విజిలెన్స్ దాడులు నిర్వహించి సరి చేయాల్సిన అధికారులు వారి ఇళ్ళకే రికార్డులు పట్టుకెళ్ళి మేము సంతకాలు చేయిస్తామనే మనె స్థాయికి వ్యాపారులు ఎదిగారంటే వారి మధ్య ఉన్న లాలూచీ ఏ మేరకు ఉంటుందో ఊహించగలరు.

ఆర్.బి.కెల్లోనూ అంతంత మాత్రమే... మున్సిపాలిటీ 23 ఆర్బికేలు ఉన్నప్పటికీ వాటికి కూడా అంతంత మాత్రంగానే ఎరువులు సరఫరా జరుగుతుంది. జిల్లాకు వచ్చే 14 మెట్రిక్ టన్నుల ఎరువులను ఏడు మెట్రిక్ టన్నులు మాత్రమే భరోసా కేంద్రాలకు అందిస్తున్నారు. అక్కడ కూడా రైతులకు వ్యవసాయానికి సరిపడే ఎరువులు లభ్యం కావడం లేదు. జిల్లా వ్యవసాయ ఉన్నతా ధికారులు ఒక్కో ఆర్ బి కె లకు ముందు ఒక లోడు సుమారు పది టన్నులు క్రెడిట్ రూపంలో వస్తుంది. రైతులు వారితోంపేసి అమౌంట్ చెల్లించిన తరువాత, మళ్లీ అవసరాన్ని బట్టి మరి కొన్ని టన్నులమేరా ఎరువులను ఆయా ఆర్బికేలు కు అంది స్తారు. ఇటీవల రైతులు పాలకుల వద్ద ఎరువుల కొరతపై మొరపెట్టుకోగా ఒక ఆర్ బి కే, వి ఏ ఏ ను రాజకీయ ప్రతినిధి వివరణ కోరగా తాను కట్టిన అమౌంట్ లో ఎరువులు ఇచ్చారని తప్పించుకునే ద్వారనిలా చెప్పి నట్లు తెలిసింది. వెంటనే ఆ నేత వ్యవసాయ అధికారులకు పిలిపించి రైతుల డబ్బును ఎందుకు ఇంత మోసం చేస్తున్నారని నిర్మొహమాటంగా నిలదీశారు. దీంతో ఆ వ్యవసాయ అధికారి ఆయా విఏఏలు కట్టిన రసీదులు తీసి చూపించారు. అంటే ఆర్బికేల్లో కూడా కొన్ని అక్రమాలు చోటు చేసుకునే అని చెప్పాలి.

బ్లాక్‌లో విక్రయాలు... కంపెనీల నుంచి డీలర్ల నుంచి సబ్ డీలర్లకు వచ్చే ఎరువులు వాటికి కొంత మొత్తంలో మరికొన్ని ఇతర ప్రొడక్టల సంబంధిత ఎరువులను వారికి అంట కొడుతున్నారు. రైతు తంబు పడిన తర్వాత కంపెనీకి ఈ బిల్లులు వెళితే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీ 2000 రూపాయల వరకు వారికి అంత ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు ఇష్టారాజ్యంగా బ్లాక్ మార్కెట్లో ఎరువులు విక్రయించి సొమ్ము చేసుకుంటు న్నట్లు తెలిసింది. నత్రజని ఎరువులను డిమాండ్ ను బట్టి అధిక ధరలకు విక్రయిస్తు న్నారు. రైతుల అవసరాలు ఆసరాగా చేసు కుని వ్యాపారులు దోచుకుంటున్నప్పటికీ ఉన్నతాధికారులు కనీస చర్యలు చేపట్టక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. కంపెనీలు వ్యాపారులకు అదనపు ప్రోడక్టను అంటగట్టడంతో వారిని నిలదీసే అధికారం వ్యవసాయ అధికారులు కోల్పోతున్నట్లు తెలిసింది. బిల్లులు అడిగి నప్పటికీ ఇవ్వకుండా ఎరువులు విక్రయించ టంపై ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. స్థానిక కృష్ణ ట్రేడింగ్ కంపెనీ దొడ్డిదారిన విక్రయాలు చేస్తూ అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు రైతులు ఆవేదన చెందుతున్నారు. రాత్రి సమయాల్లో ఆటోలపై ఎక్కించి ఇతర మండలాలకు తరలిస్తున్న కృష్ణ ట్రేడింగ్ కంపెనీ ప్రొప్రైటర్ రిటైల్ మార్కెట్ సిండికేట్ అధినేతగా ఉన్నట్లు తెలిసింది. తెల్లవారి ఆయన ఒక రేట్ ఫిక్స్ చేసి మిగిలిన వ్యాపారులకు వివరిస్తారు అని విశ్వసనీయంగా తెలిసింది. ఎరువులు బ్లాక్ మార్కెట్లో విక్రయించడంలో ఏళ్ల తరబడి పాతుకుపోయిన వ్యాపార టెక్నిక్ తో రైతులను ఇట్టే మోసం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. విజిలెన్స్ అధికారులకు సమస్యలు వివరిస్తామని వ్యాపారుల వద్ద చెప్పినప్పటికీ ఒక సిక్స్ ఏ కేస్ అవుతుంది మాకేం అవుతుంది అని ధీమా వ్యక్తం చేయడం వారు అక్రమ వ్యాపారంలో ఆరితేరిన విధానం తెలుస్తుంది. విజిలెన్స్ అధికారులు జిల్లా వ్యవసాయ అధికారులు వీరిపై దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.